# భాష వొక గునుగు పువ్వు

కోటి చంచల్ పత్రీ కృతులు

రెండు నిద్రరాని కళ్ళు

గుండె పగిలిన చప్పుడు

ఉప్పు నీటి వాసన

పయిలం కొడుకా పయిలం

లేనే లేనిది కాలం

గుంజిన కొద్దీ తెగే బతుకు

పచ్చీసాటలో తలలూ రప్పలూ

లోలాయపడి తిరిగొచ్చిందీ వాక్యం

రొమ్ముల్లో చతికిలపడి చకితపడి

నలుపెక్కింది బరువెక్కిందీ

తెలుపెక్కి చీకటెక్కిందీ

మల్ల మా పోచారం కుంతలమ్మ గునిగే

అంగజపు మొక్కయిందీ... వాక్యం

అప్పుడప్పుడూ

శుక్ల కామం పూసుకున్న నవ్వులు

పోయంలో సలసల కాగే ఆకుపచ్చటి ఈర్ష్య

ఎయ్‌రా... దెబ్బ

గుందు కెలికి రావాలె

మాటను తక్కువ జెయ్యకురా పాలోడా

మాటంటే... మాటే...

పానం బోవాలె

బోనమెత్తాలె

తానం జేయించాలె...

అక్కడందరూ

ఖాళీ చేసిన తొవ్వల్ని జూడు

శవమంటిన తరువాత

వాహకులందరూ వెళ్ళిపోయిన తరువాత

మిగిలిన అర్రాస్ పెంటల్ని జూడు

దొమ్మీకి ముందు కూల్చిన

ఇండ్లను జూడు

పగుల గొట్టిన బండమైసమ్మ గుండ్లను జూడు

గుంబజ్‌ను జూడు

కవీ...

తొలుచుకోరా పురుగుని

పని... ముట్టయ్యింది

ఎత

గునుగుపూల గుట్టయ్యింది

ఎత్తుకోరా

సిద్ధార్థ
(బొమ్మలబాయి – 31.12.2000)